## 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

### పొన్నాలకు ప్రత్యేక ఫీడర్ బ్రేకర్ ఏర్పాటు

**సిద్దిపేట అర్బన్, మే 12,ప్రభాతవార్త :**

24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా కోసం పొన్నాలకు ప్రత్యేక ఫీడర్ బ్రేకర్ ఏర్పాటు చేసినట్లు డీఈ రాంచంద్రయ్య తెలిపారు. అర్బన్ మండలం పొన్నాల సబ్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక 11 కేవీ ఫీడర్ బ్రేకర్‌ను సర్పంచ్ వెంకటయ్యతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈ రామచంద్రయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు పొన్నాల గ్రామంతో పాటు పట్టణ పరిధిలోని పలు కాలనీలు ఒకే ఫీడర్‌గా ఉండగా వాటిని తగ్గించి గ్రామానికి ప్రత్యేక ఫీడర్ బ్రేకర్ ఏర్పాటు చేశామని తెలిపారు. దీంతో లోడ్ తగ్గి గ్రామానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవడంతో పాటు అంతరాయం కలగకుండా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాసులు, ఏఈ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఎల్ఐ తానాజీ, ఎల్ఐ శ్రీనివాస్‌రెడ్డి, లైన్‌మెన్ పర్శరాములు,నాయకులు సంపత్ యాదవ్, జైపాల్‌రెడ్డి, నందకుమార్ పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## కాంగ్రెస్ పార్టీ నుంచి గౌరిరెడ్డి శ్రీధర్‌రెడ్డి సస్పెన్షన్

**కొండాపూర్, మే 12 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆదేశాల మేరకు గౌరీరెడ్డిగారి శ్రీధర్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం మల్కాపూర్ చౌరస్తాలో ఆయిన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని వ్యక్తి శ్రీధర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకుని తొగర్‌పల్లి గ్రామ శివారులో నూతన పరిశ్రమ యజమానిని బెదిరిస్తున్న విషయం తెలిసిందే. పరిశ్రమను గ్రామానికి రావద్దనే ఉద్దేశంతోనే యాజమాన్యాన్ని బెదిరిస్తున్న శ్రీధర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ సేవాలాల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రశాంత్‌గౌడ్ మాట్లాడుతూ తన సతీమణి సర్పంచ్‌గా ఉన్నప్పుడు తొగరపల్లిని నాశనం చేశారన్నారు. శ్రీధర్‌రెడ్డికి పిచ్చి పట్టిందని అతడిని ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్‌లో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పై ప్రభు, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, కిషన్‌నాయక్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం దిగుమతి ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

### మిల్లుల్లో జాప్యం చేయకుండా

## ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి

### కలెక్టర్ హైమావతి

**సిద్దిపేటఅర్బన్/చిన్నకోడూరు, మే12, ప్రభాతవార్త**

మిల్లులలో ధాన్యం దిగుమతిలో జాప్యం కాకుండా వచ్చిన 12 గంటల లోపు దిగుమతిచేసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి మిల్లర్ యజ మానులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని హనుమాన్ నగర్‌లోని రాజీవ్‌రహదారి పక్కనగల జగదాంబ ఇండస్ట్రీస్,సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి లక్ష్మీశ్రీనివాస ఆగ్రో ప్రొడక్ట్స్, చిన్న కోడూరు మండలం రాముని‌పట్ల శివపార్వతి రైస్‌మిల్, మల్లారం గ్రామంలోని రామాంజనేయ మిల్‌లలో ధాన్యం దిగుమతి ప్రక్రియను ఆమె జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జి.తనూజతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలంటే లారీలు, ట్రాక్టర్‌లలో మిల్లు లకు పంపించిన ధాన్యాన్ని దిగుమతిలో జాప్యం చేయకుండా వెంటనే దిగుమతిచేసుకోవాలని మిల్లర్ యజమానులను ఆదేశించారు. మిల్లుకు వచ్చిన వాహనాలు 12 గంటల లోపు దిగుమతి చేసుకోవాలని లేనట్లయితే జరిమానా విధించాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. దిగుమతిలో జాప్యం కాకుండా ఎక్కువ మంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని రోజు 30, 40 మంది హమాలీలు ఉండేలా తప్పనిసరిగా మెయిం టైన్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగు మతి చేసుకోవాలని ప్రైవేటుగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని తర్వాత దింపుకోవాలని ఆదేశించారు. దిగుమతిలో జాప్యం కాకుండా రెవెన్యూ అధికారులను నియమించినట్లు వేగంగా దిగుమతి చేయా లని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తూనికల కొలతల శాఖ అధికారి శివరంజని, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించండి

### కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి



కలెక్టర్ ప్రతిమాసింగ్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, మే 12, ప్రభాతవార్త :** రైతుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్‌ను కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రతిమాసింగ్‌ను, ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి కలిసి రైతుల సమస్యలపై చర్చించారు. నర్సాపూర్ నియోజక వర్గంలోని రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపించాలని, రైస్ మిల్లుల వద్ద లారీలు నిలిచిపోతున్నాయని వెంటనే అన్‌లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఒక గ్రామం నుంచి ఒక లారీ రైస్‌మిల్‌కి వెళ్తే తిరిగి రావడానికి పదిరోజులు పడుతుందని, త్వరగా పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కోటా కింద మంజూరుచేసిన ఇళ్ల విషయంలో జాప్యం జరుగుతుందని, ఇప్పటికీ 400 ఇళ్లను మాత్రమే మంజూరు చేశారని ఇంకో 1000 మంజూరుచేయలేదని తక్షణమే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే నియోజకవర్గంలో నెల కొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. మద్దతు ధర, రైతుభరోసా, బోనస్ డబ్బులు రైతులకు అందేలా చూడాలన్నారు.ధాన్యం కొనుగోలు విషయంలో ఇదే పద్ధతి వ్యవహరిస్తే బీఆర్ఎస్ అధిష్టానం పిలుపుమేరకు రైతుల పక్షాన నిలబడి ఉద్యమిస్తామన్నారు. నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. ఆమెతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను విజ్ఞాన బండాగారాలుగా తీర్చిదిద్దుతా

### జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్ దరిపల్లి చంద్రం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

గ్రంథాలయాలు అంటే ఒక దేవాలయమని ప్రతి ఒక్క విద్యార్థికి గ్రంథాలయాలు దేవాలయంగా నిలుస్తాయని జిల్లా గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం అన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయంలో మంగళవారం ఆయన నూతన గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 17 గ్రంథాలయాల్లో చదువుతోపాటు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు వసతులు ఏర్పాటు చేస్తానని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులు గ్రంథాలయలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోని గ్రంథాలయాలను విజ్ఞాన బండాగారాలుగా తీర్చి దిద్దుతానని తెలిపారు. నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను గ్రంథాలయాలో అందుబాటులో ఉంచుతానని తెలిపారు. గ్రంథాలయాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకవస్తే వెంటనే పరిష్కారిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన సిఎం రేవంత్‌రెడ్డి, పదవి రావడానికి సహకరించిన జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఇన్‌చార్జి మంత్రి వివేక్‌వెంకటస్వామి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్టీఓ నంబరు డా॥ లక్కరసు సూర్యచంద్రవర్మ, పార్టీ నాయకులు మంద పాండు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న దరిపల్లి చంద్రం

# పంట కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

### బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, మే 12, ప్రభాతవార్త :**

పంట కొనుగోళ్లల్లో కాంగ్రెస్ సర్కార్ దారుణంగా విఫలమైందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు వెంటనే కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల కష్టాలను తెలుసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బండచెర్లపల్లి గ్రామంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, శనగలు విక్రయించిన రైతులకు ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి చెల్లింపులు కాలేదన్నారు. మార్కెట్లలో ఇంకా సగంపైగా పంట నిల్వలు పేరుకుపోయి ఉన్నాయి.. రైతులు 40 రోజులుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ధాన్యం తరలించడానికి లారీల కొరత తీవ్రంగా ఉందని...ఆర్‌టిఏ అధికారులు, వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసులను రంగంలోకి దించి రోడ్లపై వెళ్లే ఖాళీ వాహనాలను మళ్లించి వెంటనే ధాన్యం తరలించాలన్నారు. రైస్ మిల్లులు ధాన్యం దించుకోవడం లేదని ప్రభుత్వం రైస్‌మిల్ అసోసియేషన్లతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. వర్షాలు పడి పంట తడవకముందే యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగుల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ చుట్టూ తిరగడం మానేసి వెంటనే ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. ఆయనవెంట బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

**ఉపాధి హామీ కూలీలలో మాట ముచ్చట**

సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక గ్రామ, రైతులు, ఉపాధి హామీ కూలీలతో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు మంగళవారం మాట ముచ్చట నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు వారాల కూలీ డబ్బులు రాలేదని కూలీలు హరీష్‌రావు దృష్టికి తెచ్చారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వడ్లు బి గ్రేడ్ కిందకు రాస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ హయాంలో కొనుగోళ్లు బాగున్నాయని రైతులు వివరించారు.మళ్లీ మంచిరోజులు రావాలని కెసిఆర్ పాలన రావాలంటూ రైతులు ఆకాంక్షించారు. మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని కెసిఆర్ మళ్లీ వస్తారని రైతులకు, ఉపాధి హామీ కూలీలకు హరీష్‌రావు భరోసా కల్పించారు.

# సొంత భవనంలోకి తహసీల్దార్ కార్యాలయం




మర్కుక్‌లో నూతనంగా నిర్మించిన ఐటిసి భవనం

**మర్కుక్, మే 12 (ప్రభాతవార్త):** ఇన్నాళ్లు అద్దె భవనంలో కొనసాగిన మర్కుక్ తహసీల్దార్ కార్యాలయం ఇకపై ప్రభుత్వం నిర్మించిన సమీకృత కార్యాలయ సముదాయం(ఐటిసి)లో నిర్వహించనుంది. ప్రజలకు మెరుగైన సేవలు, ఒకేచోట ప్రభుత్వ కార్యాలయాల సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన ఐటిసి భవనంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయంవిధులు ప్రారంభించారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు అద్దె భవనంలో కొనసాగిన కార్యాలయంలో స్థలాభావం, పార్కింగ్ సమస్యలు, ప్రజలకు సరైన నిరీక్షణ సౌకర్యాలు లేకపోవడం వంటి ఇబ్బందులు ఉండేవి. ముఖ్యంగా ధరణి సేవలు, ఆదాయ, కుల, నివాస ధృవపత్రాలు, వారసత్వ నమోదు, పాస్‌బుక్‌లకు సంబంధించిన పనుల కోసం వచ్చే ప్రజలు గంటల తరబడి నిలబడాల్సి వచ్చేది. కొత్తగా ఏర్పాటుచేసిన ఐటిసి భవనంలో విశాలమైన గదులు, ప్రత్యేక విభాగాలు, తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు, నిరీక్షణ మందిరం వంటి సౌకర్యాలు కల్పించడంతో ప్రజలకు మరింత సౌకర్యవంతంగా మారిందని తహసీల్దార్ సరిత తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, సమీకృత కార్యాలయ సముదాయాలద్వారా ఒకేచోట వివిధ శాఖల సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. రెవెన్యూ సిబ్బంది కూడా కొత్త వాతావరణంలో విధులు ప్రారంభించా రని, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ నిర్ణ యాన్ని స్వాగతిస్తూ ఐటిసి భవనం ద్వారా ప్రజ లకు మెరుగైన పరిపాలన అందుతుందని అభిప్రా యం వ్యక్తం చేశారు.

**రెండు రోజుల్లో ఎంపిపి కార్యాలయం తరలింపు**

ఇక మరో రెండు రోజుల్లో మండల ప్రజా పరిషత్ కార్యాలయం కూడా పూర్తిస్థాయిలో ఐటిసి భవనంలోకి మారనున్నట్లు ఎంపిడివో అశోక్ కుమార్ తెలిపారు. దీంతో రెవెన్యూ, ఎంపిపి సహా పలు శాఖల కార్యాలయాలు ఒకేచోట అందుబాటులోకి రానుండ డంతో ప్రజలకు మరింత సౌలభ్యం కలుగనుంది.

## రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా చిట్యాల శ్వేత

**మర్కుక్, మే 12 (ప్రభాతవార్త):** వీరనారి చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా ప్రభుత్వం నియమించడం పట్ల మర్కుక్ మండల రజక సంఘం నాయకుడు పాపోల్ల రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన చిట్యాల శ్వేతకు పదవి దక్కడం రజక సామాజిక వర్గానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. మహిళా హక్కుల పరిరక్షణలోనూ, వారి సమస్యల పరిష్కారంలోనూ చురుకైన పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. చాకలి ఐలమ్మ మనవరాలికి ఈ అవకాశం కల్పించడం సంతోషదాయకమని తెలిపారు.

## రంగధాంపల్లి హనుమాన్ దేవాలయంలో హరీష్‌రావు ప్రత్యేక పూజలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** రంగధాంపల్లి పంచవటి హనుమాన్ దేవాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారి విగ్రహ పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో హరీష్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎస్సీ సెల్ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు

**చిన్నశంకరంపేట, మే 12,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్ష పదవికి మంగళవారం ముత్తిగల రామచంద్రం నామినేషన్ వేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులుకు నామినేషన్ పత్రాలను అందించారు. కాగా మండల పరిధి కొర్విపల్లి గ్రామానికి చెందిన ముత్తిగల రామచంద్రం కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా సేవలందిస్తున్నారు.

# రెవెన్యూలో లీలలు...

**భూమి గోరంత... పట్టాలు కొండంత..**

**పొజిషన్‌లో ఒకరు... పట్టాలలో మరొకరు**

**"సర్వేతోనే లెక్క పక్క" అంటున్న రైతులు..**



తహశీల్దార్ కార్యాలయం

**పాపన్నపేట, మే 11, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో భూముల వ్యవహారం రోజురోజుకూ సంక్లిష్టంగా మారుతోంది. వాస్తవానికి భూమిని సాగు చేస్తున్నవారు ఒకరైతే, అధికారిక పట్టాదారు పాస్‌బుక్స్‌లో పేర్లు మరొకరికి ఉండటం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. భూమి గోరంత ఉన్నా... పట్టాలు మాత్రం కొండంతగా నమోదవుతున్నాయి అనే విమర్శలు వినిపిస్తున్నాయి. రైతుబంధు, పంట రుణాలు, బీమా వంటి ప్రభుత్వ పథకాల లబ్ధి కూడా అసలు సాగుదారులకు అందకుండా పోతుందనే ఆవేదన వ్యక్తమవుతోంది.

**351, 361 సర్వే నెంబర్‌లపై వివాదం...**

పాపన్నపేట మండలపరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులోఉన్న 351, 361 సర్వే నెంబర్‌లు ప్రస్తుతం తీవ్ర వివాదానికి కేంద్రబిందువుగా మారింది. ఈ భూములకు సంబంధించిన పట్టాల వ్యవహారంలో రెవెన్యూ శాఖ అధికారులు అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలు రైతుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. రైతుల వాదన ప్రకారం, 351, 361 సర్వే నెంబర్‌లకు చెందిన భూములు కేవలం కొత్తపల్లికే పరిమితం కాకుండా అన్నారం, నాగ్సన్‌పల్లి, లక్ష్మీనగర్ గ్రామాలకు చెందిన రైతులు కూడా తరతరాలుగా సాగు చేస్తున్నారు. తాతల కాలం నుంచి ఈ భూములపై వ్యవసాయం చేస్తూ ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నామని రైతులు చెబుతున్నారు. అయితే, పాత పహాణీలు, అడంగళ్ళు, రెవెన్యూ రికార్డుల్లో సాగుదారుల పేర్లు ఉన్నప్పటికీ, అసలు భూమి సాగు చేస్తున్న వారికి పట్టాలు ఇవ్వకుండా, భూమితో సంబంధం లేని వ్యక్తుల పేర్లపై పట్టాలు జారీ చేశారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి.

351, 361 సర్వే నెంబర్‌లు పూర్తిగా కొత్తపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్నప్పటికీ, ఇతర గ్రామాలకు చెందిన కొందరికి ఈ మొత్తం వ్యవహారంలో క్షేత్రస్థాయి పరిశీలన జరగలేదని రైతులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం భూమి హక్కుల నిర్ధారణకు గ్రామసభ అభిప్రాయాలు తీసుకోవాలి, సర్వే నిర్వహించాలి, భూమి పొజిషన్ పరిశీలించాలి. కానీ ఇవేవీ పాటించకుండా పట్టాలు జారీ చేశారని రైతులు మండిపడుతున్నారు.

**రైతుబంధు... రుణాలు అందని ద్రాక్ష..**

భూమిని సాగు చేస్తున్న రైతుల పేర్లు రికార్డుల్లో లేకపోవడంతో బ్యాంకులు పంట రుణాలు నిరాకరిస్తున్నాయని రైతులు చెబుతున్నారు. రైతుబంధు, పంట బీమా, ఇతర ప్రభుత్వ పథకాల లబ్ధి కూడా పట్టాదారు పేర్లకే పరిమితం అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమి పొజిషన్‌లోఉన్న రైతు బ్యాంకుకు వెళ్తే రికార్డుల్లో పేరు లేదు అంటూ రుణాలు ఇవ్వకపోగా, పట్టాలలో పేరు ఉన్నవారు మాత్రం ప్రభుత్వ ప్రయోజనాలు పొందుతున్న పరిస్థితి నెలకొంది.

**పెరుగుతున్న భూ వివాదాలు...**

రెవెన్యూ రికార్డుల్లో పొరపాట్లు, వారసత్వ మార్పులు నమోదు కాకపోవడం, పాత సర్వే నంబర్ల గందరగోళం కారణంగా గ్రామాల్లో భూ వివాదాలు పెరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు భూమిని కొనుగోలు చేసి సంవత్సరాలుగా సాగు చేస్తున్నప్పటికీ, మ్యూటేషన్ ప్రక్రియ పూర్తికాక అధికారిక యజమానులుగా గుర్తింపు పొందడంలేదని చెబుతున్నారు.



రోడ్డు ప్రమాదం మృతి చెందిన వ్యక్తి (ఫైల్‌ఫొటో సర్కిల్‌లో)

## రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

**టేక్మాల్, మే 12, ప్రభాతవార్త:** టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. జోగిపేట నుండి సాలోజిపల్లి గ్రామానికి వచ్చేందుకుగాను కోరంపల్లి గ్రామానికి చెందిన హనుమంతు(58) ఎక్సెల్ వాహనంపై వస్తుండగా, నాందేడ్ అకోలా 161 జాతీయ రహదారిపై వేగంగా పిట్లం నుంచి వస్తున్న కారు ఢీకొట్టిందని స్థానికులు చెప్పారు. ఈ ప్రమాదంలో హనుమంతుకు తీవ్ర గాయాలయ్యాయి. అంబులెన్స్‌లో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## ఉరేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

**అల్లాదర్గం, మే 12, ప్రభాతవార్త:** ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మండల పరిధిలోని కాగితంపల్లి గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన బెస్త వెంకయ్య(69)కు కల్లు తాగే అలవాటు ఉందన్నారు. మంగళవారం కల్లుతాగిన మైకంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంకయ్యను జోగిపేట ఆసుపత్రికి తరలించగా అప్పటికి అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ వివరించారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**చిన్నశంకరంపేట, మే 12, ప్రభాతవార్త:** కుటుంబకలహాలతో వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధి గవ్వలపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. చిన్నశంకరంపేట ఎస్ఐ శివానందం కథనం ప్రకారం...గవ్వలపల్లి తండాకు చెందిన కాట్రతో చందర్(50)కు మరోని, లక్ష్మీ ఇద్దరు భార్యలు. ఉమ్మడి కుటుంబంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొంత కాలంగా కుటుంబసభ్యుల మధ్య గొడవలు జరుగుతుండేవని బంధువులు తెలిపారు. సోమవారం సాయంత్రం కుటుంబసభ్యుల మధ్య గొడవలు జరగగా కాట్రోత్ చందర్ గవ్వలపల్లి శివారులోని చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు బయటకు తీయగా అప్పటికే చందర్ మృతి చెందాడు. భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పేకాట స్థావరంపై దాడి.. నలుగురి అరెస్ట్

**చిన్నకోడూరు, మే 12,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామంచ గ్రామ శివారులోని రంగనాయకసాగర్ ప్రాజెక్టు సమీపంలో కొందరూ వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో చిన్నకోడూరు ఎస్ఐ చంద్రమోహన్ పేకాట స్థావరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నించగా నలుగురు పారిపోగా మరో నలుగురుని అదుపులోకి తీసుకున్నారు. చంద్లాపూర్ గ్రామానికి చెందిన విశ్వనాథం శ్రీనివాస్(37), విశ్వనాథం రంగాచారి(44), దరిపల్లి రాజు(33), దరిపల్లి ప్రశాంత్(32)లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. సూరగోని శేఖర్, బల్లింగ్ గౌరయ్య, మెరుగు రాజు, రాచకొండ మల్లేష్ పారిపోయినట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న వారి నుంచి రూ.2.700 నగదు పేకాట ముక్కలు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

**పందిల్ల శివారులో ఎనిమిది మంది...**

**హుస్నాబాద్ రూరల్, మే 12, ప్రభాతవార్త :** మండలంలోని పందిల్ల వాగు శివారులో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ అధికారులు, హుస్నాబాద్ పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈదాడిలో జూదం ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... పందిల్ల వాగు సమీపంలో కొంతకాలంగా జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, హుస్నాబాద్ పోలీసులతో కలిసి దాడిచేపట్టారు. దాడిలో అక్కడ జూదంలో పాల్గొన్న ఎనిమిది మందిని పట్టుకున్నారు. వారినుంచి రూ.19,250 నగదు, ఆరు సెల్‌ఫోన్లు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడినవారిలో సందిల్ల గ్రామానికి చెందినవారు ఉండగా, హుస్నాబాద్ మండలంలోని మడద గ్రామానికి చెందిన వ్యక్తులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. జూద కార్యకలాపా లపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## కెమికల్ ట్యాంకర్ దగ్ధం

**మొగుడంపల్లి, మే 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాడ్గి గ్రామ శివారులో జాతీయ రహదారిపై కెమికల్ ట్యాంకర్ దగ్ధమైన సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది.చిరాగ్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం... జాతీయ రహదారిపై వెళుతున్న కెమికల్ ట్యాంకర్‌కు అకస్మాత్తుగా మంటలు అంటుకుని పూర్తిగా కాలిబూడిదయింది. ట్యాంకర్‌ను నిప్పు అంటున్న విషయాన్ని గమనించి స్థానికులు అగ్నిపాపక కేంద్రానికి సమాచారం అందించగా అగ్నిమాపక వాహనం సంఘటన స్థలానికి చేరుకునే లోపే ట్యాంకర్ పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న చిరాగ్‌పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తాడ్దాన్‌పల్లిలో కేబుల్ దొంగకు గ్రామస్థుల దేహశుద్ది ముగ్గురు పరారు

**చౌటకరు, మే 12, ప్రభాతవార్త:**

పట్టపగలు కేబుల్ వైర్లను దొంగిలిస్తూ పట్టుబడిన ఒక వ్యక్తికి ప్రజలు దేహశుద్ది చేసిన సంఘటన మండల పరిధిలోని తాడ్దాన్‌పల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... బస్వాపూర్ గ్రామానికి చెందిన వడ్డె పుల్లయ్యతో పాటు చిలప్‌చెడ్ మండలం చండూర్ గ్రామానికి చెందిన శివ, రవి, కొడిపల్లి మండలం వెంకట్రావ్‌పేట గ్రామానికి చెందిన కుమార్ కొన్నిరోజుల క్రితం పొలాల వద్ద బోరు మోటార్లకు అమర్చిన కేబుల్ వైర్(కాపర్)లను దొంగలించడం పనిగా పెట్టుకున్నారు. మంగళవారం పట్టపగలు నలుగురు వ్యక్తులు గ్రామ శివారులోని శుశ్రుత్ ఫార్మసీ కళాశాలలో బోరు మోటారుకు అమర్చిన కేబుల్ వైర్‌ను కట్ చేశారు. కత్తరించిన కేబుల్ వైర్‌తో ప్రహరీగోడ దూకి పారిపోయే ప్రయత్నం చేస్తుండగా దొంగలను గమనించిన వాచ్‌మెన్ వారిని పట్టుకునేందుకు యత్నించగా పుల్‌కల్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన వడ్డె పుల్లయ్య దొరకగా మరో ముగ్గురు పరారయ్యారు. దొంతనం జరిగిన విషయాన్ని వాచ్‌మెన్ గ్రామస్థులకు సమాచారం అందించడంతో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకుని దొంగకు దేహశుద్ది చేసి పోలీసులకు అప్పగించారు. పరారైమన దొంగల పేర్లను, వారి మొబైల్ నంబర్‌లను పట్టుబడిన వడ్డె పుల్లయ్యను తెలుసుకున్న పోలీసులు పరారైన వారి జాత కోసం ఆరా తీస్తున్నారు.

## శ్రీసుబ్రహ్మణ్యస్వామి నూతన ఆలయం ప్రారంభం

-డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్


సుబ్రహ్మణ్యస్వామి నూతనఆలయాన్నిప్రారంభిస్తున్న ఆంజనేయులుగౌడ్

**నర్సాపూర్, మే 12, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండలం పెద్దచింతకుంట సమీపంలోని శ్రీజలహనుమాన్ ఆలయంలో హనుమాన్జయంతి సందర్భంగా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజాకార్యక్రమాలకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నూతనంగా నిర్మించిన శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయాన్ని ఆంజనేయులుగౌడ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా హనుమాన్దీక్ష గురుస్వాములు పత్రాల యాదగౌడ్గురుస్వామి, పత్రాల ప్రభుగౌడ్గురుస్వాముల ఆధ్వర్యంలో హనుమాన్ మాలదీక్ష స్వాములు అందరూ తమ దీక్షమాలను విరమణ చేయించారు. హనుమాన్ జయంతి ఉత్సవాలకు మెదక్ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసినిరెడ్డి హాజరై ఆంజనేయాస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష గురు స్వాములు పత్రాల యాదగౌడ్, పత్రాల ప్రభుగౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్రెడ్డి, సర్పంచ్ పద్మావతిఅశోక్గౌడ్, నాయకులు, కార్యకర్తలు, హనుమాన్మాల దీక్షస్వాములు, భక్తులు తదితరులు పాల్గొనారు.

**శ్రీజలాంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి...**
హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరై శ్రీజలాంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేకపూజలు చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్వామి, ఎల్లమ్మ దేవతలను దర్శించుకుని పూజలుచేశారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ గుండె శివకుమార్తోపాటు ఆలయ పూజారులు ఎమ్మెల్యే సునీతారెడ్డిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్తోపాటు ఉపసర్పంచ్ అంజయ్య, వార్డుసభ్యులు కాటం బిక్షపతిగౌడ్, మాజీ ఆలయకమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్చారి, గురుస్వాములు పత్రాల యాదగౌడ్ పత్రాల ప్రభుగౌడ్, అంజయ్య, బాల్రాజ్ హనుమాన్దీక్ష స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోతంశెట్టిపల్లిలో పర్యటించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు


ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న దృశ్యం

**కొల్చారం, మే 12, ప్రభాతవార్త:**
కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ మంగళవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన, రైతులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడ్డమీది శ్రీనివాస్ ముదిరాజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికిచెందిన బోల లావణ్య కుటుంబానికి చెందిన నాలుగు తులాల బంగారం పుస్తెలతాడు గుర్తుతెలియనిదొంగలు అపహరించిన ఘటనపై స్పందించిన ఆంజనేయులుగౌడ్, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పుల్లబోయిన దుర్గేష్ముదిరాజ్, గడ్డమీది నర్సింలు, పోచయ్య, రాములు, రమేష్, ఏగొండతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖేడ్ ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం


సన్మానం చేస్తున్న దృశ్యం

**నారాయణఖేడ్, మే 12, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ సమక్షంలో మంగళవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నర్సులను శాలువాతో సన్మానించి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు విఠల్, జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**అల్లాదుర్గం, మే 12, ప్రభాతవార్త:**
ఈ నెల 13వ తారీఖు నుంచి ఇంటర్మీడియట్ సప్లమెంటరరీ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్యామ్రావు తెలిపారు. పరీక్షలకు హాజరయ్య విద్యార్థులు ఉదయం 8గంటల వరకల్లా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

## చాపల వ్యాపారిని పరామర్శించిన ఎమ్మెల్యే

**కొల్చారం, మే 12, ప్రభాతవార్త:**
కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తా సమీపంలోని రైతు వేదిక ముందు చాపల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బోల ఏగొండ లావణ్య దంపతులను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మంగళవారం రోజున ప్రమర్శించారు. సోమవారం మధ్యాహ్నం లావణ్య తన వ్యాపార కొట్టులో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడు చోరీచేసిన ఘటనపై ఎమ్మెల్యే ఆరా తీశారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, ఘటనకు సంబంధించిన పూర్తివివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా బాధితకుటుంబానికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్, యూత్ అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్రావు, నాయకులు సూరెగారి నరేందర్రెడ్డి, సంతోష్కుమార్, విష్ణు, రమేష్ రామన్న, తుక్కాపూర్ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, చిట్యాల యాదయ్య, సిద్ధిరాములు, రాజా గౌడ్, జెంగిటి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## రసాయనశాస్త్రంలో లీలాప్రసాద్కు పిహెచ్డి

**పటాన్చెరు, మే 12, ప్రభాతవార్త:**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయనశాస్త్ర విభాగం పరిశోధకవిద్యార్థి లీలాప్రసాద్ కౌతారపు డాక్టరేట్కు అర్హతసాధించారు. ద్రవ ఔషధ మోతాదు రూపాల నాణ్యతను అంచనావేయడానికి డిజైన్ ద్వారా నాణ్యతదృష్ట్యా హరితవిశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధిచేసి, సిద్ధాంతవ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనశాస్త్రవిభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.రత్నమాల మంగళవారం ఈవిషయాన్ని వెల్లడించారు. డాక్టర్ లీలాప్రసాద్ డాక్టోరల్ పరిశోధన, ఔషధద్రవఫార్ములేషన్లకోసం సుస్థిరమైన, విశ్వసనీయమైన హరిత క్రోమోటోగ్రాఫిక్ విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు తెలియజేశారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు తీరని కష్టాలు

-రైతుల ఆధ్వర్యంలో రాస్తారోకోలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి


రాస్తారోకో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**కౌడిపల్లి, మే 12, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులకు తీరని కష్టాలు మిగిలాయని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఎద్దేవాచేశారు. మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంలో రైతులు 765 జాతీయ రహదారిపై కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సారా రామగౌడ్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ధర్నాలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలిస్తే 30నుండి 40రోజులవరకు తూకం వేయకుండా రైతులను అస్తవ్యస్తంగా బాధపెడుతుందని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వవలసిన రైతుబంధును బంద్ చేసిందని, పెట్టుబడికి అప్పుగా తీసుకువచ్చిన డబ్బులతో పంటలు పండించుకుందామంటే రైతులకు కరెంటు బందు చేసిందని ఆమె అన్నారు. ఎన్నో కష్టాలకు ఎదుర్కొని పండించిన పంటను సకాలంలో తూకం వేస్తారని ఆశించిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తే కేంద్రాల వద్ద సంచులు లేవని, హమాలీలు సరిగ్గా లేరని, లారీల కొరత ఉందని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె అన్నారు. తాను నియోజకవర్గంలోని 50 గ్రామాలు తిరిగి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకుంటే కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆమె అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో త్వరితగతిన తూకంవేసి ధాన్యం కొనుగోలు చేసి సకాలంలో రైతులకు డబ్బులు వారి బ్యాంకుఖాతాలో వేయాలని ఆమె డిమాండ్చేశారు. కార్యక్రమంలో రాష్ట్రఉత్తమరైతు బాన్సువాడ మహిపాల్రెడ్డి, ఆయాగ్రామాలకు చెందిన రైతులు, సర్పంచులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బండి సంజయ్కు రేవంత్ సర్కార్ అండ

-ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం


పార్టీ నాయకులతో మాట్లాడుతున్న మాజీ చైర్మన్ వై.నరోత్తం

**జహీరాబాద్, మే 12, ప్రభాతవార్త:**
కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పైన నమోదైన పోక్సో కేస్విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్కు రాష్ట్రప్రభుత్వం అండగా నిలుస్తూ పోక్సో కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం అన్నారు. మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ బండి భగీరథ మైనర్బాలికపై అత్యాచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. హోంశాఖను చూసే సీఎం ఈ విషయంలో ఏమీ పట్టించుకోనట్లు ప్రవర్తించడం సరికాదన్నారు. మైనర్ బాలికపై అఘాయిత్యాలకు పాల్పడ్డాడన్న ఆరోపణలతో భగీరథపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఇంతవరకు అరెస్ట్ చేయలేదన్నారు. బాలికను కుటుంబ సభ్యులను పోలీసులు బెదిరిస్తూ పోక్సో కేసుకాకుండా సాధారణకేసుగా మార్చి కేసును నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. భగీరథను వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్చేసారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు యస్.గోపాల్, నబిసాబ్ తదితరులు ఉన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమానికి సహకరించండి: తహసీల్దార్


ప్రజాప్రతినిధులు బిఎల్ఓల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

**జహీరాబాద్, మే 12, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు బిఎల్వోలు సహకరించాలని తహసీల్దార్ పి.దశరథ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ సమావేశం మందిరంలో రాజకీయ పార్టీల అధ్యక్షులు, కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు బిఎల్వోలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎండి యూనుస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన మ్యాపింగ్ చేసుకొని తమ కుటుంబ సభ్యుల మొత్తం వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. 2022 2024 సంబంధించిన ఓటర్ లిస్ట్లను సవరించుకొని కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇంటింటికి వచ్చే బిఎల్ఓలకు తమ కుటుంబానికి సంబంధించిన కుటుంబ సభ్యుల పేర్లను ఇతర వివరాలను తెలియజేయాలన్నారు. సమావేశంలో ఆయాపార్టీల మండల అధ్యక్షులు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు బిఎల్వోలు అధికారులు పాల్గొన్నారు.

## బోయిన్పల్లిలో హనుమాన్ జన్మోత్సవ వేడుకలు

**కంటోన్మెంట్, మే 12, ప్రభాతవార్త:**
హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బోయిన్పల్లి పెద్దతోకట్ట దాసాంజనేయ దేవాలయం, సీతారాంపూర్లోని శివపంచాయతన హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన వేడుకల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సాయిబాబాయాదవ్, ప్రకాశ్, విజయ్, శ్రీకాంత్రెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ డివిజన్గా ముత్తంగి

-రూ.84 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేసిన ఎమ్మెల్యే జిఎంఆర్


పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**పటాన్చెరు, మే 12, ప్రభాతవార్త:**
ముత్తంగి డివిజన్ను అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని డిఎస్ కాలనీ, సాయిప్రియా కాలనీ, పార్థ కాలనీలలో 84 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, యుజిడి నిర్మాణ పనులకు స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన కాలనీలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతిరెడ్డి, ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, ప్రభాకర్, కుమార్గౌడ్, శ్రీనివాస్రెడ్డి, కిట్టు, అమ్జాద్, ఆయాకాలనీల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లవల్లిలో బలవంతపు భూసేకరణ ఆపాలి

-తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు


ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, మే 12, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లిగ్రామంలో బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. నేడు రైతుసంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నాచేసి ఆర్డిఓ రాజేందర్కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ శివారులోని సర్వే నెం.142, 160లలోగల 337.37 ఎకరాల సాగుచేస్తున్న వ్యవసాయ భూమికి ప్రభుత్వం ఇచ్చిన భూసేకరణకు గజిట్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్చేశారు. పచ్చని పొలాలు కాకుండా వ్యవసాయానికి యోగ్యంకాని భూములను కంపెనీలకు తీసుకోవాలని అన్నారు. రైతులకు న్యాయంజరిగేవరకు పోరాటంచేస్తామని అన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, గ్రామం మాజీ సర్పంచ్ శంకరయ్య, రైతులు రామకృష్ణ, ఆంజనేయులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్లో మరో పోక్సో కేసు నమోదు

**జూబ్లీహిల్స్, మే 12, ప్రభాతవార్త:**
జూబ్లీహిల్స్లో మైనర్బాలికలను, యువతులను మోసంచేసి డబ్బులు దండుకున్న కేసులో ప్రధాననిందితుడు చంద్రశేఖర్ ఆజాద్ స్నేహితుడైన జితిన్ (22)పై మరో పోక్సో కేసు నమోదైంది. తనను లైంగికంగా వాడుకోవడంతోపాటు సోషల్ మీడియాలో ఫొటోలు పోస్ట్ చేశాడని, డబ్బులు లాగాడని ఒకబాలిక జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఇప్పటికే ఈ వ్యవహారంలో నాలుగు కేసులు నమోదవ్వగా తాజా కేసు నమోదుతో ఈ సంఖ్య అయిదుకు చేరింది. ఈ వ్యవహారంలో మొత్తం ఎనిమిది మందిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బండి సాయిభగీరథను తక్షణమే అరెస్టు చేయాలి

-ఎమ్మెల్యే మాణిక్రావు డిమాండ్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్రావు

**జహీరాబాద్, మే 12, ప్రభాతవార్త:**
మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణల నేపథ్యంలో పోక్సో కేసు నమోదైన కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ను వెంటనే అరెస్ట్చేయాలని ఎమ్మెల్యే మాణిక్రావు డిమాండ్చేశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన తీవ్రస్థాయిలో విమర్శలుగుప్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్రమంత్రి కుమారుడు పరారీలో ఉన్నాడని చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సిట్ విచారణ పేరిట నిందితుడిని కాపాడే ప్రయత్నంచేస్తున్నారని ఆరోపించారు. మైనర్ బాలికకు డ్రగ్స్, మద్యం ఇచ్చి అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ, పోలీసులు మూడు నెలలపాటు ఫిర్యాదు స్వీకరించకుండా తాత్సారం చేశారని మండిపడ్డారు. దీనికి రాజకీయ ఒత్తిళ్లే కారణమని ఆరోపించారు. బాధిత బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేస్తే వారిపైనే కేసులు నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. మీడియాలో వార్తలు వెలువడిన తరువాతే పోలీసులు కేసు నమోదుచేశారని అన్నారు. ఇతరులపై నైతిక విలువల గురించి మాట్లాడే బండి సంజయ్, తనకుమారుడిపై నమోదైన పోక్సో కేసుపై నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులకు తక్షణమే పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈసమావేశంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరాసంఘం మండలపార్టీ అధ్యక్షుడు వెంకటేశం, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్, కోహీర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు, సర్పంచ్ మచేందర్, ప్రవీణ్, కౌన్సిలర్ గౌస్ గౌరీ, నాయకులు రాజ్కుమార్, జగదీష్, రాజుపటేల్, హషం, అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసిలను అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు, మే 12, ప్రభాతవార్త:**
నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించి వారికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవడంలో ముఖ్యమంత్రిసహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లిగ్రామానికి చెందిన ఉపేంద్రకుమార్, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామానికి చెందిన సుజాతలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైనవైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వారికి మంజూరైన మూడు లక్షల 25వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతిపత్రాలను మంగళవారం ఎమ్మెల్యే జిఎంఆర్ చేతులమీదుగా వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్రెడ్డి, యునూస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

**సదాశివపేట, మే 12, ప్రభాతవార్త:**
సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మంగళవారం ఆత్మకూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపిటిసి, మాజీ మండలపార్టీ అధ్యక్షులు సత్యనారాయణ కుమారుడు సాయిని పరామర్శించారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్సపొందిన సాయి ఇటీవల ఇంటికి చేరుకున్న నేపథ్యంలో ఎమ్మెల్యే వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే సాయికి మెరుగైనవైద్యం కొనసాగించాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ సాయి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గడీల సుధీర్రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బేగరి సుధాకర్, నాయకులు రాందాస్, భీమన్న, రాజుగౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి ద్వారా పేదలకు చేయూత...

**కెపిహెచ్బి కాలనీ, మే 11, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేదలకు చేయూతలవిస్తోం దని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్కి చెందిన జంగం ప్రశాంత్, తల్లారి మమతలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు కాగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతోమంది పేదలకు చేయూత అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, బాలాజీ, కొప్పిశెట్టి దినేష్కుమార్, గంధం రాజు, విటల్రెడ్డి, కనకయ్య, అస్లాం, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి, బండి రమేష్కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థికి రూ.50 వేల నగదు బహుమతి అందజేత

**దుండిగల్, మే 11, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు. మంగళవారం భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అభినందనసభలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి లక్ష్మీనారాయణకు రూ.50వేల నగదు పురస్కారం అందజేశారు. మండల స్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.30వేలనగదు బహుమతి అందజేయగా, 500పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేలచొప్పున, 490పైగా మార్కులుసాధించిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ప్రోత్సాహక నగదు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నతశిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం బౌరంపేట్ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, నాయకులు మన్నే శేఖర్ముదిరాజ్, మిద్దెల మల్లారెడ్డి, కటకం విరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రచయితల పుస్తకాల ముద్రణకు ఆర్థిక సహాయం

**నాంపల్లి, మే 12 ప్రభాతవార్త:**
సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం తెలంగాణకు చెందిన రచయితలను ప్రోత్సహించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణకు చెందిన రచయితలు తాము రచించిన భాష, సాహిత్యం, కళలు, చరిత్ర, సంస్కృతి వంటి విభాగాలకు సంబంధించిన సృజనాత్మక, పరిశోధనాత్మక, విమర్శనాత్మక రచనల ముద్రణకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు ప్రకటించారు. ఈమేరకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అర్హత కలిగిన రచయితలు తమ రచనలను ముద్రణ సహాయం కోసం సమర్పించాలని కోరారు. ఎంపికైన రచనలకు విశ్వవిద్యాలయంనుండి ఆర్థికసహాయం అందించబడుతుందని పేర్కొన్నారు. తమరచనలను విశ్వవిద్యాలయం వెబ్సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తెలుగుయూనివర్సిటీ.ఏసి.ఇన్ ద్వారా డౌన్లోడ్చేసుకున్న దరఖాస్తు నమూనాలో పూర్తి వివరాలతో సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తులతోపాటు రచన ప్రతిని జతచేయాలని సూచించారు. దరఖాస్తులను సమర్పించేందుకు మే 31 చివరితేదీగా నిర్ణయించారు. ఆసక్తిగల రచయితలు తమ దరఖాస్తులను యూనివర్సిటీ విస్తరణ సేవావిభాగంలో కానీ లేదా రిజిస్ట్రార్, సురవరం ప్రతాపరెడ్డి తెలుగువిశ్వవిద్యాలయం పరిపాలన భవనం, సాయినగర్, బాచుపల్లి ప్రాంగణం, మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా, హైదరాబాద్-500118 చిరునామాకు పంపించాలని, మరిన్ని వివరాలకు 8019569245 నంబరులో సంప్రతించాలని తెలిపారు.

## కమనీయం హైందవీయం నృత్యరూపకం

**రవీంద్రభారతి, మే 12 ప్రభాతవార్త:**
ప్రముఖ సాంస్కృతిక సంస్థ త్రైలోక్య ఆర్ట్స్ అసోసియేషన్ 17వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా రవీంద్రభారతి ప్రధానమందిరంలో హైందవీయంపేరిట కూచిపూడి నృత్య రూపకం బహురమణీయం, కమనీయంగా ప్రదర్శింపబడింది. ఈ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా.కె.వి.రమణాచారి జ్యోతిప్రజ్వలనంచేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. భారతీయ సనాతన ధర్మం, ఆధ్యాత్మిక వైభవం భారతీయసంస్కృతి పరిణామాన్ని ప్రతిబింబించేలా హైందవీయం నృత్యరూపకాన్ని రూపొందించారని ప్రశంసించారు. కళాకారుల నృత్య ప్రదర్శన అద్భుతం, అమోఘమని కొనియాడారు. సుమారు 140మంది కళాకారులు ప్రదర్శించిన ఈ కూచిపూడి నృత్యరూపక ప్రదర్శన ఆబాలగోపాలాన్ని తన్మయుల్ని చేసింది. ప్రముఖ కూచిపూడి నాట్యాచారిణి ఇందిరాపరాశరం కొరియోగ్రఫీతో, కళారత్నం బ్నిం రచన, డిఎస్వి.శాస్త్రి సంగీతం ప్రదర్శనను మరింత రక్తికట్టించింది. హైందవీయం నృత్యరూపకంలో అత్యంత ప్రతిభ కనబరిచిన శ్రియా కులకర్ణి, హరిగీతిక, కె.ధన్వి, హర్షిణిరెడ్డిలను ఘనంగా సత్కరించి నాట్య దీపశిఖ అవార్డులను బహూకరించారు. కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.చింతా రవిబాలకృష్ణ, డా.సీతామూర్తి, రాంబాబు, దినేష్బాబులు పాల్గొనగా, సంస్థప్రతినిధులు సీతారామచార్యులు, ఇందిరాపరాశరం, మాధవ్ కార్యక్రమం సమన్వయంచేసారు.

## ఆర్టీసి బస్సు కింద పడి యువకుడి మృతి

**చాంద్రాయణగుట్ట, మే 12, ప్రభాతవార్త:**
ప్రమాదవశాత్తు ఆర్టీసి బస్సు వెనుక చక్రాల కింద పడి ఒక యువకుడు మృతిచెందిన సంఘటన మంగళవారం ఉదయం ఛత్రినాక పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ బి.కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం... జియాగూడ నివాసి, ప్రైవేటు ఉద్యోగం చేసే కరణ్కోట్ అభిషేక్(25) ద్విచక్రవాహనంపై కర్మన్ఘాట్కు వెళుతున్నాడు. శంషీర్ గంజ్ వాటర్వర్క్స్ ప్రాంతానికి రాగానే అటుగా వెళుతున్న ఫారూక్నగర్ డిపో బస్సు వెనుక చక్రాల కింద ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. దీంతో బస్సు వెనుక చక్రం అతని భుజంపై నుండి వెళ్ళింది. తలకు బలమైన గాయాలైయ్యాయి. విషయం తెలుసుకున్న సబ్ఇన్స్పెక్టర్ ఆర్.ప్రేమ్ కుమార్, సిబ్బంది హుటాహుటిన అక్కడికిచేరుకొని గాయపడ్డ అభిషేక్ను అంబులెన్స్లో ఆసుపత్రికి తరలించారు. మార్గంమధ్యలో అభిషేక్ మరణించాడు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు హుస్నాబాద్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక...!?

**ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో మంత్రి పొన్నం సమక్షంలో ఎన్నిక**
**ఆశావాహుల్లో ఉత్కంఠ.. చివరి క్షణాల్లో వేగంగా రాజకీయ సమీకరణాలు**


హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం

**హుస్నాబాద్ రూరల్, మే 12, ప్రభాతవార్త**
హుస్నాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక నేడే జరగనున్నట్లు పట్టణంలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు విశ్వసనీయ సమాచారం వెలువడడంతో ఆశావాహుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. కొన్ని రోజులుగా కోఆప్షన్ సభ్యుల ఎంపికపై హుస్నాబాద్ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. పది మంది వరకు ఆశావాహులు దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. అయితే కేవలం నలుగురికి మాత్రమే అవకాశం ఉండటంతో చివరి నిమిషం వరకు రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నట్లు తెలుస్తోంది. నియమాల ప్రకారం ఒక బీసీ, ఒక ఓసీ, ఒక మైనార్టీ, ఒక క్రిస్టియన్ వర్గాలకు కో ఆప్షన్ సభ్యత్వం ఇవ్వాల్సి ఉండగా ప్రస్తుతం కొన్ని పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. బీసీ వర్గం నుంచి పున్న సది, ఓసీ వర్గం నుంచి అయిలేని అనిత, మైనార్టీ నుంచి ఎండి హస్సన్, క్రిస్టియన్ నుంచి ఖాత గ్లోరీనా పేర్లు దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే అధికారిక ప్రకటన మాత్రం ఇంకా వెలువడలేదు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆమోదంతోనే ఈ ఎంపికలు జరుగుతున్నాయని ప్రచారం కొనసాగుతోంది. మరోవైపు పదవులు ఆశించి అవకాశం దక్కని మిగతా ఆశావాహులను సమన్వయం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇదివరకే స్థానిక నాయకత్వానికి సూచనలు చేసినట్లు సమాచారం. దీంతో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కేవలం సాధారణ ప్రక్రియ కాకుండా రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం హుస్నాబాద్ పట్టణంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ సాగుతోంది. చివరి నిమిషంలో మార్పులు ఉంటాయా..? ఇప్పటివరకు వినిపిస్తున్న పేర్లకే అవకాశం దక్కుతుందా..? మంత్రి సమక్షంలో ఎలాంటి ప్రకటన వెలువడనుంది..? అన్న ప్రశ్నలు కార్యకర్తలు, ఆశావాహుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే ఈ వ్యవహారంపై పూర్తి స్పష్టత నేడు ఎన్నిక ప్రక్రియ పూర్తయ్యాకే వచ్చేఅవకాశం ఉంది. ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో జరగనున్న సమావేశం రాజకీయంగా కీలకంగా మారగా.. ఆశావాహుల్లో ఉత్కంఠ పెరిగి.. చివరి క్షణాల్లో వేగంగా రాజకీయ సమీకరణాలు మారుతాయా అనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.


రైతులతో మాట్లాడుతున్న బాల్‌నర్సయ్య

## ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

**సిపిఎం మండల కార్యదర్శి బాల్‌నర్సయ్య**

**కొండపాక, మే 12, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మంగళవారం జప్తినాచారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పాత పద్ధతిలోనే ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కాంట అయిన రైతులకు గోస తప్పడంలేదని ఆయన వాపోయారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు నెల రోజుల నుండి కంటిమీద కునుకులేకుండా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. లారీల కొరత పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. 90 లక్షల టన్నుల ధాన్యం కొంటామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు 10 లక్షల టన్నుల ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను అధికారులు దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని కోరారు. అయన వెంట రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మూడోజు కనకచారి, రైతులు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సమావేశాలను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న సిపిఎం నాయకులు మల్లారెడ్డి

**కొమురవెల్లి, మే 12, ప్రభాతవార్త :** సిద్దిపేటలోని వైది కాలం కృత బ్యాంకెట్ హాల్‌లో ఈనెల 27,28వ తేదీలలో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల సీపీఎం మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎం దేశంలో ప్రజలు రైతులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షన నిలబడుతుందన్నారు. ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ సర్కార్ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లపై రాష్ట్ర ప్రభుత్వం సవరణలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశాలకు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, విజయ రాఘవన్‌లు హాజరవుతున్నట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, తేలు ఇస్తారి, బక్కెల్లి బాలకిషన్, బిక్షపతి, సున్నం యాదగిరి, కానుగుల రాజు, తడక్కపల్లి శ్రీనివాస్, తాడూరు నరేష్, కర్రోళ్ల ఎల్లయ్య, సార్ల యాదయ్య, ఆరుట్ల రవీందర్, దాసరి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**గజ్వేల్ టౌన్, మే 12 (ప్రభాతవార్త):** హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం గజ్వేల్‌లోని అంగడిపేట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి లక్ష తమలపాకులతో అర్చన నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు వితాల మురళిమోహన్‌శర్మ మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి తమలపాకులతో అర్చన చేయడం వల్ల కోరిన కోర్కెలు నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుడాల దామోదర్, దూబకుంట లక్ష్మణ్, కైలాస శ్రీనివాస్, బెజుగామ రాము, విజయ్, ప్రభాకర్, శ్రీహరి, కాపర్తి వైకుంఠం, కైలాస ప్రశాంత్, షేర్ల నర్సింలు, బైరి రవి, ఆర్యవైశ్య నాయకులు భద్రయ్య, అయ్యప్ప శ్రీనివాస్, నోముల మహేందర్, హనుమాన్ భక్త బృందం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**పులిహోర పంపిణీ**

**గజ్వేల్ టౌన్, మే 12 (ప్రభాతవార్త):** పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా సిరిపురం చంద్రకళ సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, మల్యాల భద్రయ్య, కైలాస ప్రశాంత్, ఉప్పల కృష్ణమూర్తి, శ్రీనివాస్, లక్ష్మణ్, ఉమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**శివాజీనగర్ హనుమాన్ దేవస్థానంలో...**

**హుస్నాబాద్ టౌన్, మే 12, ప్రభాతవార్త :** పట్టణంలోని శివాజీనగర్‌లో గల హనుమాన్ దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా అభిషేక పూజ, చందన పూజ, ఆకు పూజ, వడమాల పూజ, మన్యసూక్త హోమం, గణపతి హోమం, నవగ్రహ హోమం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న, ఐలేని శంకర్ రెడ్డి, పచ్చిమట్ల రవీందర్, గోపగోని శోభన్ బాబు, కొమురవెల్లి రవీందర్, ఐలేని మాధవరెడ్డి, బొలిశెట్టి శివయ్య, దేవస్థానం పూజారి రామక పవన్ శర్మ తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడగా, భజనలు, ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలి : సర్పంచ్

**జగదేవ్‌పూర్, మే 12 (ప్రభాతవార్త):** గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని తీగుల్‌నర్సాపూర్ సర్పంచ్ ఏలూరి సంధ్యశ్రీనివాస్ అన్నారు. మంగళవారం సర్పంచ్ అధ్యక్షతన బాలవికాస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలు, నాయకులతో కలిసి గ్రామసభ ఏర్పాటు చేశారు. సమావేశంలో సర్పంచ్ సంధ్య మాట్లాడుతూ బాలవికాస్ సంస్థ గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చినందుకు సంతోషంగా ఉందని, ప్రజల భాగస్వామ్యంతో ఆదర్శ గ్రామ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. బాలవికాస్ సంస్థ ప్రాజెక్టు సీనియర్ కో-ఆర్డినేటర్ వసంత మాట్లాడుతూ బాలవికాస్ సంస్థ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా వివిధ రాష్ట్రాల్లో 40 సంవత్సరాలుగా పలు పథకాలను అమలు పరుస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కె.స్వామి, పాలకమండలి సభ్యులు, బాలవికాస్ సంస్థ ఆదర్శ గ్రామ పథకం మేనేజర్ మంజుల, డెవలప్మెంట్ ఏజెంట్ రమేష్, పంచాయతీ కార్యదర్శి స్వామి, నాయకులు లక్ష్మినర్సింహారెడ్డి, కనకయ్య, రాములు, రాజు, కనకారెడ్డి, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ సంధ్య శ్రీనివాస్

## పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**గజ్వేల్ టౌన్, మే 12 (ప్రభాతవార్త):** పాలిసెట్ ప్రవేశ పరీక్ష-2026ను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని గజ్వేల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చి.వి.కృష్ణారావు, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బిట్ల వేణులు తెలిపారు. ఈనెల 13వ తేదీ బుధవారం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయం 9.30 గంటలకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఆలస్యంగా వచ్చే వారికి పరీక్ష కేంద్రంలోకి ప్రవేశం ఇవ్వబడదని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సిద్దిపేటలో ఆయుష్ ఉచిత వైద్య శిబిరం

**సిద్దిపేట అర్బన్, మే 12,ప్రభాతవార్త :** ఇంటిగ్రేటెడ్ ఆయుష్ 50 పడకల ఆసుపత్రి వైద్యాధికారులు జిల్లా కేంద్రంలోని 42వ వార్డులోని స్ప్రెస్ స్కూల్ మంగళవారం ఉచిత ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఉమాదేవి అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధుల రోగులను పరీక్షించి వ్యాధి తగ్గడానికి ఉపయోగపడే ఆహార విధి విధానాలను వివరించారు.అనంతరం ఉచితంగా ఆయుర్వేద హోమియో యునాని మందులను పంపిణీ చేశారు. ఎండ తీవ్రత నుంచి నివారణకు ఎండ దెబ్బ వడదెబ్బ తగలకుండా మందులను మందులను పంపిణీ చేశారు. మెడికల్ కాలేజీ సమీపంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ అయుష్ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వార్డు కౌన్సిలర్ కాటం శోభరఘురామ్ మాట్లాడుతూ నిరుపేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు నసీ మున్నీస, డాక్టర్ బ్యూల కుమారి, డాక్టర్ గౌతమిప్రియ, ఫార్మాసిస్టులు శివప్రసాద్, జ్యోతి, సంతోష్‌రాణి, సిబ్బంది వెంకటేష్, రమేష్, స్వామి, వార్డు ఎఎన్ఎం లక్ష్మీ, ఆశ కార్యకర్త అనురాధ,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ లీకేజీపై విచారణ జరిపి దోషులను శిక్షించాలి

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటన దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశం అని దీనిపై సిబిఐ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ అన్నారు. నీట్ పరీక్ష నిర్వహణలో లోపాలు, పేపర్ లీకేజీ ఆరోపణలు వెలుగులోకి రావడం దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో ఆందోళన చెందుతున్నారన్నారు. డాక్టర్ కావాలనే లక్ష్యంతో మే 3న దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎంతో శ్రమించి నీట్ పరీక్ష రాశారని, ఇప్పుడు పేపర్ లీకేజీ కారణంగా పరీక్షలపై అనిశ్చితి నెలకొనడం వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఇది కేవలం ఒక పరీక్షా లోపం మాత్రమే కాదు, 22 లక్షల మంది విద్యార్థుల కలలు, వారి కుటుంబాల ఆశయాలపై దెబ్బ అని అన్నారు. రాజస్థాన్‌లో జరిగిన పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా అమరవీరుల స్థూపంవద్ద బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫ్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్‌గౌడ్ మాట్లాడుతూ అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహించాల్సిన జాతీయ స్థాయి పరీక్షా పత్రాలు బయటకు రావడం అత్యంత దురదృష్టకరమన్నారు. గతంలో జరిగిన తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకోకుండా మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం కేంద్రం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. విద్యార్థులు వేలాది రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ సెంటర్లలో చేరి, హాస్టళ్లలో ఉంటూ, రాత్రింబవళ్లు కష్టపడి చదువుతారని, ఒక పేపర్ లీకేజీ కారణంగా వారి శ్రమ అంతా వృథా కావడం బాధాకరమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పరీక్షా వ్యవస్థను మరింత పారదర్శకంగా, భద్రంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘము జాతీయ అధ్యక్షులు కనకలా శ్యామ్ కురుమ,కార్యనిర్వాహ అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్, పానుగంటి విజయ్, గూడూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**హనుమాన్ జయంతి**

**సంజీవరెడ్డి నగర్, మే 12, ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా మాజీమంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ మంగళవారం అమీర్‌పేట్ కుమ్మరి బస్తీలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నాయకులు ప్రవీణ్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు గుడిగే సత్యనారాయణ యాదవ్, టిల్లు బాయ్, ప్రదీప్, వేణు గౌడ్, కూతురు నర్సింహ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ఉద్యమిస్తాం

**నర్సాపూర్ మే 12, ప్రభాతవార్త :** మెదక్ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించి బాల్య వివాహాలను రూపుమాపేందుకు ఉద్యమిస్తామని సాధన ఎన్జీవో వర్కింగ్ ప్రెసిడెంట్, రాజకీయ విశ్లేషకులు చిక్కు రాహుల్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ వచ్చిన సందర్భంగా చిక్కు రాహుల్ మాట్లాడుతూ సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇంతవరకు నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, ప్రభుత్వ బడులలో చదువుతున్న పేద విద్యార్థులకు సైన్స్ ల్యాబ్, పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామాల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా క్యాంపియన్ ను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుమల మదన్ రెడ్డిని కలిసినట్లు తెలిపారు. సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో బాల్య వివాహాల నిర్మూలనకు చేపట్టే కార్యక్రమాలపై వివరించానని తెలిపారు. మెదక్ జిల్లాలో బాల్యవివాహాలను నిర్మూలించేందుకు తగిన సలహాలు సూచనలు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ద్వారా తెలుసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలన కోసం మహిళలు యువత ముందుకు వచ్చి బాల్య వివాహాలను నిర్మూలించే ఉద్యమంలో భాగస్వాములు కావాలని చిక్కు రాహుల్ కోరారు.

## నిమ్స్‌లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు

**జూబ్లీహిల్స్, మే 12, ప్రభాతవార్త:** నిమ్స్ నర్సెస్ యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు నిమ్స్ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ నగరి బీరప్ప జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోగుల సంరక్షణలో నర్సుల సేవలు అమూల్యమని అన్నారు. ఆసుపత్రుల విజయవంతమైన సేవల్లో నర్సింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారన్నారు. నర్సుల సంక్షేమం కోసం నిమ్స్ పరిపాలన తీసుకున్న పలు కీలక నిర్ణయాలను ఆయన వివరించారు. ముఖ్యంగా నర్సింగ్ విభాగంలో అత్యున్నతమైన చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను 4కి పెంచడం, ఎయిమ్స్‌కు ప్రమాణాలకు అనుగుణంగా నర్సుల యూనిఫార్మ్‌ల మార్పు, నర్సింగ్ ఆఫీసర్స్‌గా నామకరణం చేయడం వంటి సంస్కరణలు నర్సింగ్ వృత్తికి మరింత గౌరవాన్ని తీసుకువచ్చాయన్నారు. ప్రత్యేక అతిథులుగా విజయ హెల్త్ కేర్ అకాడమిక్ సొసైటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ స్వరాజ్య వాణి, మాజీ మిలిటరీ నర్సింగ్ సర్వీసెస్ అధికారి మేజర్ ఎస్.పరిమళ దీప్తి పాల్గొని నర్సింగ్ వృత్తి గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా 30 సంవత్సరాలపాటు సేవలందించి పదవీ విరమణ పొందిన నర్సింగ్ అధికారులను నిమ్స్ నర్సెస్ యూనియన్ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతి వీర్ ఉప్పిన్, అసోసియేట్ డీన్ టి. రోషిణి పాల్ , అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి లక్ష్మీ భాస్కర్, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, డా.మార్త రమేష్ ,నిమ్స్ నర్సెస్ యూనియన్ అధ్యక్షురాలు ఎస్. ఆశాలత , ప్రధాన కార్యదర్శి కృష్ణ తేజావత్ , కోశాధికారి ఎ.సౌజన్య, సి.ధనలక్ష్మి, టి.వి.రమాదేవి, అలీస్, నగేందర్, శ్రీదేవి,నాగేశ్వరీ, రాణి, సరస్వతి, లత, విజయ కుమారి, పద్మావతి, లలిత కుమారి, తేజ, వినోద లక్ష్మీ, సుధ, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బండి భగీరథ్‌పై చర్యలు తీసుకోవాలి

**జూబ్లీహిల్స్, మే 12, ప్రభాతవార్త :** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇంఛార్జి మాగంటి సునీతగోపీనాథ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మహిళా నేతలు తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ ఛైర్మన్ సీతాదయాకర్‌కు వినతిపత్రం అందించారు. బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైనప్పటికి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత బాలికకు, వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కేసును రాజకీయ కోణంలో కాకుండా సాధారణ ఆడపిల్లకు జరిగిన అన్యాయంగా చూడాలన్నారు. తప్పు ఎవరు చేసినా తగిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత బాలికకు న్యాయం జరిగేవరకు బీఆర్ఎస్ పార్టీ తరుపున తాము పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నేతలతోపాటు, మాజీ కార్పొరేటర్లు దేదీప్యరావు, సామల హేమ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ అన్నపూర్ణ

## నర్సుల సేవలు వెలకట్టలేనివి

**-జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ**

**గజ్వేల్ టౌన్, మే 12 (ప్రభాతవార్త):** గజ్వేల్ కేంద్ర జిల్లా ఆసుపత్రిలో మంగళవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కేంద్రఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ నర్సుల సేవలు వెలకట్టలేనివని, ఒక అమ్మలా, అక్కగా, చెల్లిగా రేయింబవళ్లు వారి ప్రాణాలను సైతం పనంగా పెట్టి నిస్వార్థ, ఆత్మస్థైర్యంతో, అంకితభావంతో వైద్యసేవలు అందించడం గొప్పవిషయమన్నారు.కార్యక్రమంలో ఆర్ఎంఓస్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రణీత, హెడ్ నర్సు ఉమ, రోజులిన్, నర్సింగ్ ఆఫీసర్స్ షబానా, స్వప్న, షాహిని, నజీర్, కవిత, ఉజ్మ, రేఖ, అయేషా, మమత, రమేష్, రచ, జీవన, లక్ష్మి, ఉమామహేశ్వరి, వకుళాదేవి, నిర్మల, పుష్ప, రాజు, సురేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవం

**కొండపాక, మే 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కుకునూరుపల్లిలో గౌడ సంఘం అధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ అలయ ప్రథమ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షుల కళ్యాణాన్ని కనుల పండువగా జరిపించారు. అంతకు ముందు ఎదుర్కోళ్లు, యాగం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మహిళలు భక్తిశ్రద్దలతో బోనాలు అమ్మవారికి సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ మల్లం కనవ్వఐలయ్య, ముద్దాపూర్ సర్పంచ్ తూం శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాచం నవీన్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, ఎన్ఆర్ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యురాలు కొల సద్గుణ రవీందర్, మాజీ ఎంపిటిసి భూరమైన భూములు గౌడ్, నాయకులు నరేందర్, ఇండ్ల కనకయ్య, గౌడ సంఘం సభ్యులు పాల శంకర్, పాల భాస్కర్, ఐలేష్, సంతోష్ గౌడ్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 7వ నాభిశిల వార్షికోత్సవం

**కొండపాక, మే 12, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లిలో మంగళవారం నాభిశిల (బొడ్రాయి) పండుగ 7వ వార్షికోత్సవాన్ని సర్పంచ్ కన్నెమైన సంపత్‌యాదవ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండితుల వేదమంత్రోచ్చరణల మధ్య గణపతి పూజ, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, నాయకులు కొల సద్గుణ రవీందర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**కొండపాక, మే 12, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటిఐ, ఎటిసిలలో ఆగస్టు 2026 సెషన్ ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు కుకునూరుపల్లి ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు హచ్‌టిటిపి// ఐటిఐతెలంగాణ.గౌవ్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 10వ తరగతి, 8వ తరగతి ఉత్తీర్ణులైనవారు. 14 సంవత్సరాలు నిండినవారై ఉండాలన్నారు. ఒక్క అన్‌లైన్ దరఖాస్తుతోనే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మెబైల్ నెంబరు, అధార్ నెంబర్, ఈమెయిల్ ఐడి తప్పకుండా ఇవ్వలని అయన సూచించారు.

## పొద్దుతిరుగుడు పంటను వెంటనే కొనుగోలు చేయాలి

**తొగుట, మే 12, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పొద్దుతిరుగుడు రైతులు ప్రభుత్వ నిర్లక్ష్యంపై దున్నపోతుతో మార్కెట్ యార్డు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన చేస్తూ ఆందోళన చేపట్టారు. పొద్దుతిరుగుడు ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. మార్కెట్ యార్డులో ధాన్యం పోసి 40 రోజులు దాటినా కొనుగోలు ప్రారంభించకపోవడంతో ఇబ్బందులుపడాల్సి వస్తుందని రైతులు తెలిపారు. రైతులను పట్టించుకోని ప్రభుత్వం ఎక్కడ అంటూ దున్నపోతును పట్టుకొని తొగుట మార్కెట్ యార్డు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. పొద్దుతిరుగుడు పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి మద్దతూ ధర చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల నిరసనకు హరికృష్ణరెడ్డి, జీడిపల్లి రాంరెడ్డి, మాదాసు అరుణ్‌కుమార్, కురుమ యాదగిరి, సుతారి రమేష్, శ్రీనివాస్‌గౌడ్, ఒర్రె ఆంజనేయులు తదితరులు సంఘీభావం ప్రకటించారు.

**ఘనంగా హనుమాన్ జయంతి**

**చిన్నశంకరంపేట, మే 12,ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా చిన్నశంకరంపేట మండలంలోని హనుమాన్ ఆలయంలో భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే ఆంజనేయ స్వామికి అభిషేకాలు, యజ్ఞం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్వనూరి ప్రభాకర్‌రెడ్డి**

**రాయపోల్, మే 12 (ప్రభాతవార్త):** రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోవడం, ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్వనూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సేవలో ముదుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టారెడ్డి, ఉషనగల్ల స్వామి, నర్సింగరావు, యూసుఫ్, నాగేశ్వరరావు, వెంకట్, స్వామి, అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సభను చూసి బిఆర్ఎస్‌లో వణుకు

**బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్**


మాట్లాడుతున్న దేవులపల్లి మనోహర్‌యాదవ్

**గజ్వేల్, మే 12 (ప్రభాతవార్త):** ప్రధానమంత్రి నరేంద్రమోడి సభలో లక్షల మందిని చూసి బిఆర్ఎస్‌కు వణుకు మొదలైందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నారు. మంగళవారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ బంగారం కొనొద్దు, పెట్రోల్ వాడొద్దని మోడి అనడం చరిత్రలో మొదటిసారి అనేది పచ్చి అబద్ధం అని, 1967లో ఇందిరాగాంధీ బంగారం కొనొద్దు అన్నారని, 1967 జూన్ 6 నాటి ది హిందూ పేపర్ సాక్ష్యం అన్నారు. 2013 లో నాటి ఆర్థికమంత్రి చిదంబరం కూడా బంగారం కొనొద్దు అన్నారని, 2013 జూన్ 14 టైమ్స్ ఆఫ్ ఇండియా సాక్ష్యం, 1973లో చమురు సంక్షోభంలో ఇందిరాగాంధీ కూడా ఇంధనం ఆదా పిలుపు ఇచ్చారని, ఇప్పుడు హార్ముజ్ జలసంధి యుద్ధం వల్ల ప్రపంచ చమురు సరఫరా ఆగిపోయిందని తెలిపారు. 1500 నౌకలు చిక్కుకుపోయాయని, దేశం కోసం ఆదా చేయమనడం తప్పా, ఎగుమతులు తగ్గి దిగుమతులు పెరిగాయని, ఇది పచ్చి అబద్ధం అన్నారు. మొబైల్ ఫోన్‌లు, డిఫెన్స్, ఫార్మా ఎగుమతుల్లో దూసుకుపోతున్నామని, మొక్కజొన్న, కాటన్ దిగుమతి చేసుకుంటున్నాం అనేది అబద్ధమన్నారు. కెసిఆర్ హయాంలో తెలంగాణలో వరి వేస్తే ఉరి అని, వరి కొనలేక రైతులు రోడ్డెక్కిన సంగతి మర్చిపోలేదన్నారు. తెలంగాణ అప్పు రూ.6.71 లక్షల కోట్లు 10 ఏళ్లలో 5 రెట్లు పెంచింది ఎవరు కెసిఆర్ కాదా అన్నారు. నరేంద్రమోడి ఎప్పుడూ ఖాతాల్లో 15 లక్షలు వేస్తామని అనలేదని, విదేశాల్లో ఉన్న నల్లధనం అంతా వెనక్కి తెస్తే ఒక్కొక్కరికి రూ.15 లక్షలు వచ్చేంత ఉందని ఉదాహరణగా చెప్పారని, కావాలంటే వీడియో చూసుకోవాలన్నారు. మోడి ఇంధనం ఆదా చేయమంటే తప్పా, కెసిఆర్ ఫాంహౌస్‌లో పడుకుని రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తే ఒప్పా అని వంటేరు ప్రతాప్ రెడ్డిని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, నాయకులు నత్తి శివకుమార్, చెప్యాల వెంకట్‌రెడ్డి, మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్‌కుమార్, నాయకులు మంద వెంకట్, శ్రీరాం కృష్ణ, కదుల్ల ఎల్లేశం, సత్యనారాయణ, వెంకటయ్య పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

**చిన్నశంకరంపేట, మే 12,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన యాదగిరి(50) అదృశ్యమైనట్లు ఏఎస్ఐ విఠల్ మంగళవారం తెలిపారు. యాదగిరి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. కొంత కాలంగా ఇంట్లో గొడవపడుతుండేవాడని భార్య వెంకటమ్మ తెలిపింది. ఫిబ్రవరి 20న రాత్రి ఇంట్లో గొడవ పడి 21వ తేదీ ఉదయం ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాలేదు. గొడవపడిన ప్రతిసారి ఇలానే ఇంట్లో నుండి వెళ్లిపోయి వారం రోజులకు తిరిగి వచ్చేవాడని భార్య తెలిపింది. రెండు నెలలు గడుస్తున్నా యాదగిరి ఇంటికి తిరిగి రాలేదని, తెలిసిన వారు, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## విద్యుదాఘాతంతో వృద్ధురాలు మృతి

**చిన్నశంకరంపేట, మే 12,ప్రభాతవార్త:** కరెంట్ షాక్‌తో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల పరిధి శాలిపేటలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం... శాలిపేటకు చెందిన దుర్గమ్మ(68),నర్సయ్యలు భార్య భర్తలు. భర్త నర్సయ్య కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందాడు. దుర్గమ్మ గ్రామంలో ఉన్న పరిపూర్ణ బోధోపదేశ ప్రార్థన మందిరంలో పని చేసుకుంటూ ఉండేది. సోమవారం సాయంత్రం బకెట్‌లో వాటర్ హిటర్ పెడుతున్న సమయంలో విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. వ్యవసాయ పనులు ముగించుకొని మనుమడు శ్రీపాదరావు నానమ్మ వద్దకు వెళ్లి చూడగా దుర్గమ్మ అప్పటికే మృతి చెందడంతో పోలీసులకు సమాచారం అందించారు. మృతుని మనుమడు శ్రీ పాదరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రైతుల భూములు స్వాధీనం చేసుకోవద్దు

-జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన రైతులు
-ఎమ్మెల్సీ అంజిరెడ్డికి సమస్య వివరించిన గ్రామస్థులు



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నల్లవల్లి రైతులు

**గుమ్మడిదల, మే 12, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పరిధిలో టిజెఐఐసి ఆధ్వర్యంలో పరిశ్రమల అభివృద్ధి పేరుతో రైతులభూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని కోరుతూ గ్రామ రైతులు మంగళవారం జిల్లా కలెక్టర్ సంగారెడ్డి ప్రతీక్ జైన్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామానికి చెందిన 142, 160 సర్వే నంబర్ల పరిధిలోని సుమారు 337 ఎకరాల వ్యవసాయ భూములను పరిశ్రమలకోసం తీసుకుంటున్నారని, ఈభూములపై ఎన్నో సంవత్సరాలుగా ఆధారపడి రైతుకుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని రైతులు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తమభూములే కుటుంబాలకు ప్రధాన జీవనాధారమని, భూములుకోల్పోతే ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, పంటలపై ఆధారపడిజీవిస్తున్న వందలాది కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా రైతుల అభిప్రాయాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకోకుండా భూముల స్వాధీనం ప్రక్రియ చేపట్టడం సరికాదని పేర్కొన్నారు. రైతుల సమస్యలను మానవీయ దృక్పథంతో పరిశీలించి భూములు తీసుకోవద్దని కలెక్టర్‌ను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమస్యపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని రైతులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డిని కలిసి రైతులు తమ సమస్యను వివరించారు. గ్రామప్రజల జీవనాధారమైన భూములను కాపాడాలని, ప్రభుత్వందృష్టికి సమస్యను తీసుకెళ్లాలని ఎమ్మెల్సీని కోరారు. రైతుల తరపున ఎమ్మెల్సీకి కూడా వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నల్లవల్లిగ్రామ రైతులు, నాయకులు, మాజీ సర్పంచులు, వార్డుసభ్యులు, యువకులు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, మే 12, ప్రభాతవార్త:**
కొల్చారం మండలవ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగానిర్వహించారు. మండలంలోని పలుగ్రామాలలో ఆంజనేయస్వామి దేవాలయాలను రంగురంగులపూలు, పచ్చని తోరణాలు, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయంనుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భజనలు, అన్నదాన కార్యక్రమాలు, శోభాయాత్రల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగంపేటలో బొద్దుల రమేష్‌బాబు దంపతులు, సంగాయిపేటలో ఆకుల ఆంజనేయులు దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారికి బెల్లంపానకం, వడమాలలు సమర్పించారు. మండలంలోని పైతర, కొల్చారం, వరిగుంటం, తుక్కాపూర్, యెనగండ్ల, మాందాపూర్, కోనాపూర్, చిన్నఘనాపూర్, పోతంశెట్టిపల్లి, అంసాన్పల్లి, రాంపూర్, కిష్టాపూర్, నాయిని జలాల్‌పూర్, కొంగోడు తదితర గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా కొనసాగాయి. కార్యక్రమాలలో ఆయాగ్రామాల సర్పంచులు, గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**గుమ్మడిదల, మే 12, ప్రభాతవార్త:**
గుమ్మడిదలమండలంలోని బొంతపల్లి వీరభద్రనగర్‌లోగల ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేకపూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల మాజీ ఎంపిపి దంపతులు సద్ది ప్రవీణ్, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవీరభద్ర హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమంతుడి శోభాయాత్రలో పాల్గొని భక్తులతో కలిసి భజనలుచేశారు. కార్యక్రమంలో స్థానికయువకులు, భక్తులు, గ్రామప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పశువుల అక్రమరవాణా చేస్తే కఠినచర్యలు




జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

**మొగుడంపల్లి, మే 12, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మాడ్గి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై గల చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. అక్రమంగా పశువులను తరలిస్తే కఠినచర్యలు తప్పవని ఎఎస్ఐ మల్లేశం హెచ్చరించారు. జిల్లా ఎస్‌పి పరితోష్‌పంకజ్ ఆదేశాలమేరకు రోడ్డుపై వెళుతున్న ప్రతి వాహనాన్ని ఆపి తనిఖీ చేస్తున్నామన్నారు. పశువులను తరలించే ముందు అందుకు సంబంధించిన పత్రాలను అందుబాటులో పెట్టుకుని పశువులను తరలించాలని, పత్రాలు లేకుండా తరలిస్తే కఠినచర్యలు తప్పవన్నారు. ఎవరైనా అక్రమంగా పశువులను రవాణాచేస్తే 100కి లేదా పోలీసుఠాణాలకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎఎస్ఐ మల్లేశం సూచించారు.

## సమ్మర్ క్యాంప్ ఆకస్మిక తనిఖీ



హార్మోనియం వాయిస్తున్న ఎంఈవో సుదర్శనమూర్తి

**పాపన్నపేట, మే 12, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన పాపన్నపేటలోనిర్వహిస్తున్న సమ్మర్‌క్యాంపును ఎంఈవో సుదర్శనమూర్తి, మండల విద్యాధికారి ప్రతాపరెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు వివిధ రకాలుగా ఇస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఇందులో భాగంగా తబలా, హార్మోని వాయిద్య కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని, విద్యార్థులను అలరించారు. అనంతరం పాపన్నపేటలో నిర్వహిస్తున్న పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు శిక్షణ తరగతులను సైతం వారు పరిశీలించారు. కార్యక్రమంలో స్థానికసర్పంచ్ పావని నరేందర్‌గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాలకమిటీ అధ్యక్షురాలు శ్రీరామ్, భవాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, సమ్మర్‌క్యాంప్ ఇంచార్జ్ భట్టు నాగరాజు, ట్రైనర్లు అశ్విని, నర్సింలు, దేవయ్య, మైమూద్‌తోపాటు వివిధగ్రామాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం కొనొద్దు-భోజనం మానేయండి అన్న చరిత్ర కాంగ్రెస్‌ది కాదా?

-బిజెపి ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి

**రామచంద్రాపురం, మే 12, ప్రభాతవార్త:**
బంగారం కొనొద్దని, భోజనం మానేయండి అని చెప్పిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని బిజెపి ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి గుర్తుచేశారు. మంగళవారం రామచంద్రాపురంలోని తననివాసంలో అంజిరెడ్డి మాట్లాడుతూ హైద్రాబాద్‌లో నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తప్పుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశంలో ఆహారకొరత ఉన్నప్పుడు దక్షిణ భారతీయులు అన్నం, ఉత్తర భారతీయులు చపాతీలు తినడం తగ్గించాలని, విందులకు దూరంగా ఉండాలని సూచించినట్లు గుర్తుచేశారు. ఇందిరాగాంధీ ప్రధాన మంత్రిగా ఉండగా 1967లో ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా దేశప్రజలు బంగారం కొనవద్దని ఆంక్షలు విధించింది వాస్తవం కాదా అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉండగా ఆర్థిక క్రమశిక్షణ పేరుతో సబ్సిడీలను తగ్గించాలని చెప్పలేదా అన్నారు. నెహ్రూ ఆహారం తగ్గించమంటే దేశభక్తి అయినప్పుడు మోడీ పర్యావరణం కోసం సోలార్ విద్యుత్, ఎలక్ట్రిక్ వాహనాలు వాడమనడం దేశ శ్రేయస్సు కాదా అన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షపదవి ఎస్సీలకు కేటాయించాలి

-మాజీ ఎంపిపి దేవదాస్ డిమాండ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దేవిదాస్

**జహీరాబాద్, మే 12, ప్రభాతవార్త:**
ఝరాసంగం మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఈసారి ఎస్సీ మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తికి కేటాయించాలని మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపిపి దేవదాస్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణంలో మండలకాంగ్రెస్ ఎస్సీనాయకులతోకలిసి ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో ఆయనమాట్లాడారు. ఈసందర్భంగా దేవదాస్ మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మండల కాంగ్రెస్ కమిటీలను రద్దుచేసి కొత్త కమిటీలను ఏర్పాటుచేస్తున్న నేపథ్యంలో పాతవారిస్థానంలో కొత్తవారికి అవకాశం కల్పిస్తామని ప్రకటించారని తెలిపారు. ఈక్రమంలో త్వరలో నియమించబోయే ఝరాసంగం మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవిని నియోజకవర్గంలో అధికజనాభా కలిగిన ఎస్సీ మాదిగ సామాజికవర్గానికి కేటాయించాలని డిమాండ్‌చేశారు. ఈ విషయంలో జహీరాబాద్ ఎంపి సురేష్‌శెట్కార్ మాజీమంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ చంద్రశేఖర్ జోక్యం చేసుకుని ఎస్సీలకు మండల అధ్యక్షపదవి దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీనాయకులు విద్యాసాగర్, మధు, రాజు, ప్రశాంత్, ఎం.రాజు, లక్ష్మణ్, జైపాల్, ప్రకాష్, దయానంద్, శ్రీనివాస్, వై.లక్ష్మయ్య, మక్బూత్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

-ఆశ్రమ వార్షికోత్సవ, ఉరడమ్మ జాతరలో ఎమ్మెల్యే పూజలు



దత్తపీఠం ఆశ్రమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**న్యాల్‌కల్, మే 12, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని గుంజోటిగ్రామంలోకొనసాగుతున్న ఉరడమ్మతల్లి జాతరలో, మండల పరిధిలోని న్యామతాబాద్ గ్రామంలో శ్రీవిశ్వనందగిరి ఆశ్రమ 23వ వార్షికోత్సవ ఉత్సవాల్లో మంగళవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు పాల్గొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. గుంజోటిగ్రామ సర్పంచ్ దేశెట్టిపాటిల్, న్యామతాబాద్ సర్పంచ్ కొత్తపల్లి శ్రీకాంత్‌రెడ్డిల ఆహ్వానంమేరకు ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే డిసిఎంఎస్ చైర్మన్‌లను సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఆయాకార్యక్రమాల్లో న్యాల్‌కల్, జహీరాబాద్ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు మున్నూర్ రవీందర్, తట్టు నారాయణ, న్యాల్‌కల్ మండలపార్టీ మాజీ అధ్యక్షులు ఎల్‌చల్ నర్సింహారెడ్డి, హద్నూర్, హోతి(బి) గ్రామాలసర్పంచులు ఎంఆర్ ప్రవీణ్‌కుమార్, మచ్చేందర్, నాయకులు మాతంశెట్టి రాజ్‌కుమార్, సంగ్రాంపాటిల్(రాజుపాటిల్), అశోక్, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-మండల ప్రజలకు ఎస్ఐ రవిగౌడ్ సూచన

**కల్హేర్, మే 12, ప్రభాతవార్త:**
రోడ్డుప్రమాదాల పట్ల ప్రజలు, వాహనాలచోదకులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ రవిగౌడ్ సూచించారు. మంగళవారం ఎస్ఐ రవిగౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డునిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు, హెల్మెట్, కారుచోదకులు సీటుబెల్టును విధిగా ధరించి వాహనాలు రోడ్డుపైనడపాలన్నారు. మద్యంసేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని హితవు పలికారు. రాంగ్‌రూట్‌లో వాహనం పడపవద్దని, సిగ్నల్స్ జంప్ చేయవద్దన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఆటోలు, లోడింగ్ వాహనాలు అధికంగా తిరుగాడుతుంటాయని, ప్రయాణికులు జాగ్రత్తలుపాటిస్తూ ప్రయాణించాలన్నారు. రోడ్డునిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గంగన్నచెరువు కబ్జా ఆరోపణలు అసత్య ప్రచారం

-రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అపోహలు సృష్టించొద్దు



మాట్లాడుతున్న చంద్రుతాండ గ్రామ నాయకులు

**టేక్మాల్, మే 12, ప్రభాతవార్త:**
టేక్మాల్ మండలపరిధిలోని చంద్రుతాండలోని గంగన్నచెరువు కబ్జా అయ్యిందని కొందరుచేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యప్రచారం మాత్రమేనని చంద్రుతాండ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు జాదవ్ సంతోష్. యువ నాయకులు ప్రవంతి సర్దార్, నాయక్ జీల్య, సామ్యానాయక్, రూపుసింగ్, ధర్మ, నామనాయక్, చందర్‌నాయక్, వికాస్‌లు తీవ్రంగా ఖండించారు. మంగళవారం చెరువు కబ్జా అని వెలువడిన కథనాలకు స్పందిస్తూ పత్రికాప్రకటన చేశారు. వాస్తవ పరిస్థితిని చూసిన ప్రతి ఒక్కరికీ చెరువు ఇప్పటికీ తనసహజ విస్తీర్ణంతో నీటి నిల్వతో యథాతథంగా ఉన్న విషయం స్పష్టంగా తెలుస్తోందన్నారు. ప్రస్తుతం చెరువులో సమృద్ధిగా నీరు ఉండటం, చెరువుకట్టలు అలాగే ఉండటం, గ్రామప్రజలకు ఉపయోగపడటం అందరికీ కనిపిస్తున్న నిజమన్నారు. కేవలం వ్యక్తిగత లేదా రాజకీయ ప్రయోజనాలకోసం చెరువుపేరుతో ప్రజల్లో అపోహలు సృష్టించడం బాధాకరమన్నారు. నిజంగా చెరువు ఆక్రమణజరిగి ఉంటే సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో అధికారికసర్వే చేయించాలన్నారు. కాని ఆధారాలు లేకుండా గ్రామ ప్రజలను తప్పుదారిపట్టించే విధంగా ప్రచారం చేయడం సరైనపద్ధతి కాదని హెచ్చరించారు. అవసరమైతే అధికారుల సమక్షంలో సర్వే జరిపి నిజానిజాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. నిరాధార ఆరోపణలతో గ్రామప్రతిష్ఠను దెబ్బతీయడం ఎవరికీ మేలు చేయదని రాజకీయ పబ్బం గడుపుకోడానికే పనిచేస్తుందని ఎద్దేవాచేశారు.

## నర్సరీలో మొక్కలను సంరక్షించాలి: ఎంపిడిఓ



విటునాయక్ తండాలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపిడిఓ మహేష్

**మొగుడంపల్లి, మే 12, ప్రభాతవార్త:**
గ్రామాల్లోని నర్సరీలో ఉన్న మొక్కలను సంరక్షించుకోవాలని ఎంపిడిఓ మహేష్ పేర్కొన్నారు. మంగళవారం మండలపరిధిలోని విటునాయక్ తండాను సందర్శించి గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మహేష్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో గ్రామాల్లో మొక్కలు నాటేందుకు వీలుగా నర్సరీల్లో మొక్కలను సిద్ధంచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిఓ గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్, తుకారంలు ఉన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దుచెయ్యాలి

-సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం




మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లేశం

**చిలిపిచెడ్, మే 12, ప్రభాతవార్త:**
మోడీ ప్రభుత్వం కార్మిక, శ్రామిక వర్గంపై యుద్ధాన్ని మొదలుపెట్టిందని, ఈ లేబర్ కోడ్స్ శ్రామికుల మెడలకు బిగించిన ఉరితాళ్లేనని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం అన్నారు. మంగళవారం చిలిపిచెడ్ మండలం శీలంపల్లి రైతువేదిక వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మే డే వారోత్సవాల్లో భాగంగా మండల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తూ, గ్రామీణపేదల జీవనాధారమైన ఉపాధిహామీ పథకాన్ని ఈప్రభుత్వం ఉరి తీస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, నాయకులు శేఖర్, ధనలక్ష్మి, శేషికాల, యదమ్మ, రజియా, సులోచన, మాణిక్యం, నారాయణ, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖి హనుమాన్ ఆలయ వార్షికోత్సవం



హనుమాన్ మందిరం ఆవరణలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**రామాయంపేట, మే 12, ప్రభాతవార్త:**
రామాయంపేటమున్సిపాలిటీ 5వవార్డుపరిధిలో రెడ్డికాలనీలోని శ్రీపంచముఖి హనుమాన్ ఆలయదశమవార్షికోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయంనుంచే ఆలయప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఆలయకమిటీ ఆధ్వర్యంలో పూజలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కుంకుమపూజలో వార్డుకౌన్సిలర్ చౌదరి చరితతోపాటు పెద్దసంఖ్యలో మహిళలుపాల్గొన్నారు. కాలనీవాసులు, చుట్టు పక్కలప్రాంతాల భక్తులు పెద్దసంఖ్యలోపాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన సర్పంచ్



ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ నారాయణ చౌహాన్

**మొగుడంపల్లి, మే 12, ప్రభాతవార్త:**
మండల పరిధిలోఇ గౌసాబాద్ తాండలో కొనసాగుతున్న ఉపాధి హామి పనులను గ్రామ సర్పంచ్ నారరాయణ చైహాన్ మంగళవారం పరిశీలించారు. పనులు చేస్తున్న కూలీలతో సర్పంచ్ మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండలు మండిపోతున్నందున ఆరోగ్యంపై ఎండల ప్రభావం పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సర్పంచ్ సూచించారు. తాగునీరు అధికంగా తాగాలని, పనుల మధ్యలో కొంత వశ్రాంతి తీసుకోవాలని,, తలపై బట్టతో కాని, టోపిని కాని వినియోగించి తలకు ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## బండి సాయిభగీరథను అరెస్టు చేయాలి

-అఖిలభారతప్రజాతంత్ర మహిళాసంఘంజిల్లాకార్యదర్శి నాయిని లలిత



బండి సంజయ్, భగీరథ దిష్టిబొమ్మలు దగ్ధంచేస్తున్న దృశ్యం

**అమీన్‌పూర్, మే 12, ప్రభాతవార్త:**
మైనర్ బాలికకు మద్యం తాగించి లైంగిక దాడికి పాల్పడిన కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయిభగీరథను తక్షణమే అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబంపై తప్పుడు కేసు పెట్టించిన కేంద్రమంత్రి బండి సంజయ్‌ని తక్షణమే మంత్రి పదవి నుండి తొలగించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నాయిని లలిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిరసన తెలియజేస్తూ బండి సంజయ్ దిష్టి బొమ్మను బీరంగూడ ప్రధాన రహదారిపైన దగ్ధంచేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలికకు ప్రాణహాని పొంచి ఉందని తక్షణమే సాయిభగీరథను అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని, లేకపోతే మహిళాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంచేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సునీత, పద్మావతి, లావణ్య, సరస్వతి, మల్లేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట బీరు పరిశ్రమలో డిమాండ్ డే

-హాజరైన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



శివంపేట బీరు పరిశ్రమలో డిమాండ్ డే జరుపుకుంటున్న దృశ్యం

**చౌటకూరు, మే 12, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని శివంపేటగ్రామ శివారులోని ఎబిఇన్‌బేవ్ బీరు పరిశ్రమలో మంగళవారం డిమాండ్ డేను నిర్వహించారు. డిమాండ్ డే కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు ముఖ్యఅతిథిగా హాజరై పరిశ్రమ ప్రధానద్వారం వద్ద కార్మికులతో కలిసి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, ఉపాధ్యక్షులు, పరిశ్రమ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. బాగారెడ్డి, ప్రధానకార్యదర్శి ప్రసన్నరావు, కాంట్రాక్టు యూనియన్ నాయకులు కోడూరి సురేష్, నాయకులు విష్ణువర్ధన్‌గౌడ్, విఠల్ పాల్గొన్నారు.

## ఉచిత రొమ్ముక్యాన్సర్ పరీక్ష శిబిరం

**గుమ్మడిదల, మే 12, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామంలో ఉచిత రొమ్ముక్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎఐజి హాస్పిటల్, తెలంగాణ ప్రభుత్వం, గ్రాన్యూల్స్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈశిబిరానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్ హాజరయ్యారు. డాక్టర్ ఎస్. మధుకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో మొత్తం 67 మంది మహిళలకు పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహించారు. పరీక్షల నివేదికలను మూడురోజులలో అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా మహిళలు ఆరోగ్యపరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, జయశంకర్, మురళి, రమేష్, మహేష్, వెంకట్రామిరెడ్డి, ఆర్ల కిషన్, బిఆర్ఎస్ నాయకుడు హుస్సేన్‌తోపాటు వివిధపార్టీల నాయకులు పాల్గొన్నారు. అలాగే ఎంఎల్‌హెచ్‌పి సభా ఆఫ్రీన్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. తదుపరి ఉచిత రొమ్ముక్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని మే 15న బొంతపల్లి వార్డు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

-పోతంశెట్టిపల్లి కొనుగోలుకేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



కొనుగోలు కేంద్రాల్లో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దృశ్యం

**కొల్చారం, మే 12, ప్రభాతవార్త:**
కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి రైతు వేదిక వద్ద కొల్చారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఆరా తీశారు. అనంతరం మండలానికి సంబంధించిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గన్ని బ్యాగులు, హమాలీలు, లారీలు కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయంలో ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సునీతాలక్ష్మారెడ్డి ఈ సందర్భంగా కోరారు.

కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్, యూత్ అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్‌రావు, నాయకులు సూరెగారి నరేందర్ రెడ్డి, సంతోష్‌కుమార్, రమేష్ రామన్న, తుక్కాపూర్‌సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, చిట్యాల యాదయ్య, సిద్దిరాములు, రాజాగౌడ్, జెంగిటి పోచయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.